ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 10.12.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదాలు చెలరేగడంతో పార్లమెంట్ ఉభయ సభలు ఈ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి.
2. పేదరికం, ఆకలి దప్పుల నిర్మూలనకు విధానాలు అమలు చేయడం, యువతకు సమాన అవకాశాలు కల్పించడం వంటి చర్యల ద్వారా భారత్ ప్రపంచంలోనే ప్రసిద్ధి గాంచిందని రాష్ట్రపతి అన్నారు.
3. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రష్యా రక్షణ శాఖ మంత్రి ఆంద్రీ బెలావ్ సోవ్ ఈరోజు మాస్కోలో భారత్, రష్యా అంతర్ ప్రభుత్వ సంఘం 21వ సమావేశంలో పాల్గొంటారు.
4. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, ఎస్.ఎం కృష్ణ ఈ ఉదయం బెంగళూరులో తన నివాసంలో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో మృతి చెందారు.

**PARL- ADJOURN**

అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదాలు చెలరేగడంతో పార్లమెంట్ ఉభయ సభలు ఈ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. లోక్ సభ ఈ ఉదయం సమావేశమైనప్పుడు ప్రతిపక్ష సభ్యులు గందరగోళం సృష్టించడం పట్ల స్పీకర్ ఓం బిర్లా అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ గౌరవ మర్యాదలను పాటించి, తద్వారా దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాలని ఆయన సభ్యులకు సూచించారు. ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తన సరిగ్గా లేదని, సభ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఉందని ఆయన అన్నారు. స్పీకర్ మాటలకు కాంగ్రెస్, డిఎంకె తో సహా ప్రతిపక్ష ఎంపిలు అభ్యంతరం తెలిపారు. అధికార పక్ష సభ్యులు కూడా సభ మర్యాదలను పాటించడం లేదని ప్రతిపక్ష సభ్యులు పిర్యాధు చేశారు. దీంతో

చెలరేగిన గందరగోళం మధ్య సభను ఈ మద్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. కాగా, రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఢిల్లీలో శాంతి భద్రతల పరిస్థితి గురించి ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యుడు సంజయ్ సింగ్ ప్రస్తావించారు. దీంతో అధికార పక్ష సభ్యులు కూడా మాట కలిపి సంజయ్ సింగ్ మాటలను తప్పుపట్టడంతో ఏర్పడ్డ గందరగోళ పరిస్థితిని అదుపు చేసేందుకు సభాధ్యక్షుడు జగదీప్ ధన్కడ్ పలుమార్లు విజ్ఞప్తి చేసినా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

**NSD**

## KIREN RIJIJU: PARLIAMENT

పార్లమెంట్లో సభా వ్యవహారాలు సజావుగా నిర్వహించాల్సిన ప్రాముఖ్యతను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజీజు ఉద్ఘాటించారు. పార్లమెంట్ సభ్యులు చర్చలు, వాదనలపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ప్రస్తుత అంతరాయాలపై రిజీజు మాట్లాడుతూ... సమాజ్ వాది పార్టీ, టిఎంసి, కాంగ్రెస్ తో పాటు అనేక మంది ఎంపిలు సభలో అర్థవంతమైన చర్చలకు ఆసక్తి వ్యక్తం చేశారని అన్నారు. అయినప్పటికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధి నమ్మకం ఉంచరని రిజీజు ఆరోపించారు. కాగా, కీలక చట్టాలను ప్రతిపాదించడానికి ప్రభుత్వం కట్టుబడి వుందని అయితే పార్లమెంట్ సభ్యుల అభిప్రాయాలకు, చర్చలకు ప్రాధాన్యత ఇస్తున్నదని రిజీజు అన్నారు. ఫలవంతమైన పార్లమెంట్ సెషన్లు నిర్వహించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని మంత్రి పునరుద్ఘాటించారు. ఈ మేరకు ప్రతిపక్ష పార్టీల నుండి సహకారాన్ని ఆయన కోరారు.

**NSD**

## OPPOSITION-PROTEST

ఒక ప్రముఖ భారత వ్యాపార సంస్థపై లంచం ఆరోపణలపై పార్లమెంట్ లో ప్రతిపక్ష ఇండి కూటమి ఎంపిలు ఈరోజు నిరసన ప్రదర్శన చేశారు. కాగా, కాంగ్రెస్, డిఎంకె, జెఎంఎం, పార్టీ నేతలు ఈ నిరసనలో పాల్గొన్నారు. లోక్ సభ లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధి ,

కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకా గాంధి, జెఎంఎం నాయకుడు మహువా మాఝీ, డిఎంకె నాయకుడు కనిమోజి కరుణానిధి, ఇతరులు  నిరసనలో పాల్గొన్నారు.

**NSD**

## EARLY PREZ - HUMAN RIGHTS DAY

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా  ఈరోజు కొత్త ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల సంఘం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొని ప్రసంగించారు. పేదరికం, ఆకలి దప్పుల నిర్మూలనకు విధానాలు అమలు చేయడం, యువతకు సమాన అవకాశాలు కల్పింపించడం వంటి చర్యల ద్వారా మన దేశం ప్రపంచంలో ప్రసిద్ధి గాంచిందని రాష్ట్రపతి ఈ సందర్భంగా అన్నారు. 5 వేల సంవత్సరాల నాగరికత కలిగిన మన దేశం కరుణ, సానుభూతి, మొదలైన విలువలకు పెద్ద పీట వేసిందని సమగ్రత, సామరస్యాలతో విరాజిల్లుతోందని అన్నారు. పేదలకు న్యాయం అందించడంలో న్యాయ వ్యవస్థ వంటి కీలక వ్యవస్థలతో పాటు జాతీయ మానవ హక్కుల కమిషన్ అవిశ్రాంతంగా కృషి చేస్తోందని రాష్ట్రపతి కొనియాడారు. సమాజానికి న్యాయం, గౌరవం వెన్నెముక వంటివని వీటిని నిరంతరం కాపాడుకుంటూ ముందుకు వెళ్లాలని ఆమె పేర్కొన్నారు. కాగా, అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఒక రోజు పాటు మానసిక ఆరోగ్యంపై జాతీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎన్ హెచ్ ఆర్ సి ఒక ప్రకటనలో తెలిపింది.   "మా హక్కులు ,  ఈనాటి మా   భవిష్యత్తు అనే ఇతివృత్తంతో   ఈ సంవత్సరం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి 23 లక్షలకు పైగా కేసులు నమోదయ్యాయని, మానవ హక్కుల ఉల్లంఘన బాధితులకు 256 కోట్ల రూపాయల సాయం అందించాలని సిఫార్సు చేశామని NHRC ఆ ప్రకటనలో తెలిపింది.

**NSD**

## NHRC CHAIRPERSON- HUMAN RIGHTS DAY

'సర్వే భవంతు సుఖిన  ' అనే ఆధునిక సమాజ భావనకు   అనుగుణంగా దేశంలో మానవ హక్కుల సంస్కృతిని ప్రోత్సహించేం దుకు  ప్రతి వ్యక్తి  ముందుకు రావాలని  జాతీయ మానవ

హక్కుల కమిషన్ (NHRC) తాత్కాలిక చైర్‌పర్సన్ విజయ భారతి సయానీ పిలుపునిచ్చారు. ఈరోజు మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సయానీ ఒక సందేశం ఇస్తూ... ప్రతి వ్యక్తి హక్కులు, గౌరవాన్ని కాపాడేందుకు అందరినీ ప్రోత్సహించేం దుకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయని చెప్పారు. NHRC భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కులను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందని, ఇతర జాతీయ మానవ హక్కుల సంస్థలతో , ముఖ్యంగా గ్లోబల్ సౌత్ తో కలిసి పనిచేస్తుందని ఆమె తెలిపారు. సామర్థ్య నిర్మాణ కార్యక్రమాల ద్వారా , గత మూడు దశాబ్దాలుగా వివిధ మానవ హక్కుల సమస్యలను పరిష్కరించడంలో NHRC తన విస్తృత అనుభవం ప్రదర్శించిందని సయానీ చెప్పారు.

**NSD**

**GLOBAL INVESTMENT SUMMIT**

జైపూర్ లో జరుగుతున్న రైజింగ్ రాజస్థాన్ భౌగోళిక పెట్టుబడి సదస్సు 2వ రోజున ప్రవాసీ రాజస్థీనులకు అంకితం చేస్తారు. ఈ సదస్సులో ఈరోజు ప్రవాసీ రాజస్థాన్ సమావేశం నిర్వహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాసీ రాజస్థానీలు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. రాజస్థాన్ గవర్నర్ హరిభా కిషన్ రావ్ బాగ్డే, ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, సిక్కిం గవర్నర్ ఓం ప్రకాష్ మాతూర్ ఈ కార్యక్రమానికి హాజరవుతారు. కాగా, ఎన్ ఆర్ ఐ సదస్సుతో పాటు ఈరోజు వివిధ రంగాలకు చెందిన ఏడు సెషన్లను కూడా నిర్వహిస్తారు. ఆవిష్కరణలు, సప్లై చెయిన్ తో అంకుర పరిశ్రమలు, విద్యా, వ్యవసాయ వ్యాపారం, ఆరోగ్య సంరక్షణ రంగాలకు సంబంధించిన సెషన్లలో విషయ నిపుణులు, పరిశ్రమల ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం తమ అభిప్రాయాలను పంచుకుంటారు. కాగా, అమెరికా, మలేషియా, జర్మనీ, సింగపూర్, కొరియా దేశాలపై దృష్టి సారించిన దేశీ సెషన్లలో రాష్ట్రంలో ఈ దేశాల నుండి పెట్టుబడి అవకాశాలపై వివరణాత్మక చర్చలు జరుపుతారు. రేపు ఎంఎస్ఎంఈ సదస్సును నిర్వహిస్తారు.

**NSD**

**MP CM – JANKALYAN**

మధ్యప్రదేశ్ లో ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ నెల 11 నుంచి 26వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా జన్ కళ్యాణ్ పర్వ్ జరుపుకోనున్నట్లు ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ ప్రకటించారు. కొత్త ఢిల్లీలో మీడియాను ఉద్దేశించి డాక్టర్ యాదవ్ మాట్లాడుతూ , ఈ ప్రచారం కింద యువత , మహిళలు, రైతులు, పేదల అభివృద్ధి , సంక్షేమంపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రచారంలో భాగంగా మధ్యప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లో 18 వేల కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ , ఆవిష్కరణలు చేపట్టనున్నట్లు డాక్టర్ మోహన్ యాదవ్ తెలిపారు.

**NSD**

**RAJNATH - RUSSIA**

మన దేశ రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రష్యా దేశ రక్షణ శాఖ మంత్రి ఆంద్రీ బెలావ్ సోవ్ ఈరోజు మాస్కో లోని సైనిక సాంకేతిక సహకారంపై భారత్, రష్యా అంతర్ ప్రభుత్వ సంఘం 21వ సమావేశంలో పాల్గొంటారు. సైనిక మార్పిడి, పారిశ్రామిక సహకారంతో సహా రక్షణ రంగంలో ఇరు దేశాల మధ్య ఉన్న బహుముఖ సంబంధాలను ఇరువురు నాయకులు సమీక్షిస్తారు. కాగా, పరస్పర ఆసక్తి ఉన్న సమకాలీన ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై ఇద్దరు నాయకులు చర్చలు జరుపుతారు. రాజ్ నాథ్ సింగ్ మాస్కో లోని టోంబ్ ఆఫ్ ది అన్నోన్ సోల్జర్ వద్ద సోవియట్ సైనికులకు నివాళులర్పిస్తారు. అలాగే భారత సంతతికి చెందిన ప్రవాస భారతీయులతో సంభాషిస్తారు. అంతకుముందు నిన్న భారత నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ తుషిల్ ను రక్షణ మంత్రి సమక్షంలో రష్యాలోని యాంతర్ షిప్ యార్డ్ వద్ద ప్రారంభించారు. భారత్ లో అభివృద్ధి చెందుతున్న సముద్ర శక్తికి ఈ యుద్ధ నౌక గర్వ కారణమని, ఇరు దేశాల మధ్య దీర్ఘకాలిక స్నేహానికి ఇది ఒక కీలమైన మైలురాయని రాజ్ నాథ్ సింగ్ అన్నారు. ఆత్మ నిర్భర్ భారత్ ప్రచారంలో రష్యా మద్దతు ఇరు దేశాల మధ్య ఉన్న లోతైన ద్వైపాక్షిక సంబంధాలను ప్రతిబింబిస్తుందని అన్నారు.

**NSD**

**REV: S N KRISHNA - BENGALURU**

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర మంత్రి ఎస్.ఎం కృష్ణ ఈ ఉదయం బెంగళూరు లోని సదాశివ నగర్ లో తన నివాసంలో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో మరణించారు. కాగా, ఎస్.ఎం కృష్ణ తన రాజకీయ జీవితంలో అనేక కీలక పదవుల్లో పని చేశారు. 1999 నుండి 2004 దాకా కర్ణాటక ముఖ్యమంత్రిగా, 2009 నుండి 2012 వరకు విదేశీ వ్యవహారాల మంత్రిగా పని చేశారు. 2004- 2008 మధ్య మహారాష్ట్ర 18వ గవర్నర్ గా కూడా కృష్ణ పని చేశారు. కృష్ణ మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపం తెలిపారు. అభివృద్ధికి కట్టుబడి వున్న నాయకుడని రాష్ట్రపతి అన్నారు. ఆయన మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతాపం వ్యక్తం చేశారు. ఎస్.ఎం కృష్ణ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించారని మోదీ అన్నారు. మాజీ నాయకుడి మృతి పట్ల కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఇతర సీనియర్ నాయకులు అనేక మంది రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

**NSD**

**తెలంగాణ -SIH:**

7వ స్మార్ట్ ఇన్నోవేషన్ హ్యాకథాన్ ( SIH) ఫైనల్ కు సర్వం సిద్ధమైంది. రేపు దేశంలోని 51 కేంద్రాలలో SIH తుది దేశ ఏకకాలంలో జరుగుతుంది. దేశంలోని ప్రముఖ విద్యా సంస్థల నుంచి సుమారు 2600 బృందాలు పాల్గొంటున్న ఈ కార్యక్రమాన్ని కేంద్ర విద్యాశాఖ Virtual 70 మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రేపు ఉదయం వర్చువల్ గా ప్రారంభిస్తారు. SIH ఫైనల్ కు ఎంపికైన తెలివైన వ్యక్తులు తమ సృజనాత్మక ఆలోచనలతో పోటీపడే వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారు. తెలంగాణలోని రెండు కళాశాలల్లో ఈ కార్యక్రమం జరుగుతుంది. తొలిసారిగా జాతీయ ఈవెంట్ కు ఆతిథ్యం ఇస్తున్న రాష్ట్రానికి చెందిన ఐఐటీ-హైదరాబాద్, వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలు SIH ఫైనల్ లోని సాఫ్ట్ వేర్ భాగాన్ని నిర్వహించనున్నాయి. ఈ రెండు కళాశాలల్లో 10 సమస్యలపై 55 పైచిలుకు బృందాల నుంచి 380 మంది వ్యక్తులు పోటీ పడతారు. ఐఐటీ హైదరాబాద్ లోని బృందాలు వ్యవసాయం సంబంధిత సమస్యలపై దృష్టి పెడుతుండగా , వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లోని బృందాలు 36 గంటలపాటు సాగే హ్యాకథాన్ సమయంలో సముద్ర శాస్త్రం ,

డేటా, అనుబంధ సమస్యలకు సంబంధించిన సవాళ్లను పరిష్కచేందుకు పని చేస్తాయి. ఇటువంటి హ్యాకథాన్లు యువతలో పరిశోధన , ఆవిష్కరణ నైపుణ్యాలను ప్రోత్సహించి వారి మేధస్సుకు పదును పెడతాయని విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మహాత్మా గాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ ( MGNCRE) మాజీ చైర్మన్ డాక్టర్ WG ప్రసన్న కుమార్ అభిప్రాయపడ్డారు.

MSL

**MEA-BANGLADESH**

భారత్ తో ఉన్న అన్ని సమస్యలకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం లభిస్తుందని బంగ్లాదేశ్ ఆశిస్తోంది. నిన్న డాకాలో భారత్ తో జరిగిన ఒక రోజు విదేశాంగ కార్యాలయ సంప్రదింపుల అనంతరం, భారత్ తో కలిసి పని చేసేందుకు బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జషీముద్దీన్ తన ఆసక్తిని వ్యక్తం చేశారు. కాగా, బంగ్లాదేశ్ లో మైనారిటీ వర్గాల భద్రత, సాంస్కృతిక, మత పరమైన, దౌత్యపరమైన ఆస్తులపై దాడులపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్ కు భారత్ ఒక అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని అన్నారు. భారత్ నుండి నిత్యావసర సరుకుల సరఫరాలో అంతరాయం కలిగించవద్దని ఆయన అభ్యర్థించారు.

**NSD**

**PR: AASHISH DPP 10.12.2024**

**PARL- ADJOURN**

Both the Houses of Parliament were adjourned till 12 Noon following heated arguments between the Treasury and Opposition benches over various issues. In the Lok Sabha, when the House met this morning, Speaker Om Birla expressed unhappiness over the continued logjam and conduct of opposition members. He said, all members must maintain decorum of the House and work towards fulfillment of aspirations and expectations of people of the country. Mr. Birla said, the conduct of opposition is not appropriate and it is against the rules and procedures of the House. Opposition MPs including Congress and DMK objected to the remarks of the Speaker saying,the treasury bench is disrupting the proceedings. After this, members of the Treasury bench started sloganeering against the opposition. Amid din, the Speaker adjourned the

House till 12 Noon.

Similar scenes prevailed in the Upper House. Aam Aadmi Party member Sanjay Singh raised the issue of law and order in Delhi. It was countered by the Treasury bench members. Repeated appeals by the Chairman Jagdeep Dhankhar to maintain decorum remain unheard. Amid pandemonium, the Chairman adjourned the House till 12 Noon.

Earlier, the Rajya Sabha paid obituary to Former Chief Minister of Karnataka and former External Affairs Minister SM Krishna and observed silence for few minutes as a mark of respect.

**<><><>PARLIAMENT TEAM/1147**

**PR DP-I 10.12.2024**

**EARLY PREZ - HUMAN RIGHTS DAY**

President Droupadi Murmu today highlighted that India stands as a shining example before the world by implementing policies for poverty alleviation, hunger eradication, and offering equal opportunities to youth. President Murmu made this statement while addressing the Human Rights Day celebration organized by the National Human Rights Commission in New Delhi today. The President emphasized that India, with its civilizational heritage spanning over 5,000 years, has long upheld values of empathy, compassion, and the interconnectedness of individuals within a harmonious community. President Murmu also commended the tireless efforts of the National Human Rights Commission and other commissions, including the judiciary and key stakeholders, for being the voice of the voiceless. She complimented them for their steadfast commitment and untiring efforts toward ensuring human rights for all. The President also reaffirmed the collective resolve to contribute to building a world where justice and human dignity are the bedrock of society.

**<><>PALLAVI/1147 HRS**

**PR: AASHISH DPP 10.12.2024**

**OPPOSITION-PROTEST**

Opposition INDIA bloc MPs today held a protest at Parliament House complex over alleged bribery charges against a prominent Indian business group. Congress, DMK, JMM and Left joined the protest. Leader of Opposition in Lok Sabha Rahul Gandhi, Congress leader Priyanka Gandhi, JMM leader Mahua Maji, DMK leader Kanimozhi Karunanidhi, and others

participated in the protest.

**<><>PARLIAMENT TEAM/1050**

**PR: AASHISH DP-II 10.12.2024**

**MEA-BANGLADESH**

Bangladesh expected resolution of all "unsettled issues" with India in the quickest possible time.Following One-day foreign office consultation (FOC) with India in Dhaka on Monday,Bangladesh's foreign secretary Jashim Uddin expressed the desire to work together with India in this regard.

Bangladesh's foreign secretary reiterated Bangladesh's historic relation with India and said, both sides agreed to carry it forward in a "free, frank and candid" discussion.

He said during the meeting, India expressed its interest in advancing constructive and positive relations with Bangladesh. However, concerns were raised by India regarding the safety of minority communities and "attacks on cultural, religious, and diplomatic properties".

Jashim Uddin said India is one of our biggest trade partners of Bangladesh and stressed for removal of existing tariff and non-tariff barriers. He also requested for an undisrupted supply of essential commodities from India.

According to a report from Bangladesh Sangbad Sangstha (BSS), the river water disputes were discussed in detail during the foreign office consultation, when Bangladesh stressed inking of Teesta water sharing deal alongside renewal of the Ganges Water Treaty, which would expire in 2026. Dhaka also sought finalisation of treaties over other common rivers and expected India's cooperation in sharing flood warning data and flood management.

**NAVALSANG PARMAR/DHAKA/MAIL/1023**

**PR: AASHISH DP-I 10.12.2024**

**Kiren Rijiju:Parliament**

Union Minister of Parliamentary Affairs, Kiren Rijiju, has emphasized the importance of smooth functioning of parliamentary proceedings, urging members of Parliament to focus on debates and discussions. Speaking on the current disruptions, Mr Rijiju stated that many MPs, including those from the Samajwadi Party, TMC, and the Congress, have expressed their desire for meaningful debate in the House. However, he criticized Congress leader Rahul Gandhi, alleging that he does not believe in parliamentary

democracy. Mr Rijiju highlighted that the government is committed to passing key legislation but is prioritizing discussions and inputs from all members of Parliament.The minister reiterated the government's intent to ensure productive parliamentary sessions and urged cooperation from all Opposition parties.

**NET/1058**
**SHUKLA MP-I 10.12.2024**
**RAJNATH - RUSSIA**

Defence Minister Rajnath Singh and and his Russian counterpart Andrey Belousov will co-chair 21st meeting of India-Russia Inter-Governmental Commission on Military and Military Technical Cooperation in Moscow today. The two leaders will review the entire range of multi-faceted relations between the two countries in the field of defence, including military-to-military and industrial cooperation. They will also exchange views on contemporary regional and global issues of mutual interest.Rajnath Singh will also pay tribute to Soviet soldiers at the 'Tomb of the Unknown Soldier' in Moscow and interact with the Indian community.

Yesterday, Indian Navy's latest stealth missile frigate INS Tushil was commissioned at Yantar Shipyard in Kaliningrad, Russia, in the presence of the Defence Minister. Rajnath Singh described the warship as a proud testament to India's growing maritime might and a significant milestone in the long-standing friendship between the two countries. Defence Minister said, Russia's support to the Aatmanirbhar Bharat (self-reliant India) campaign reflected the deep bilateral ties between the two countries.

Defence Minister is on a 3-day visit to Russia beginning Sunday.

**Various Sources/0707**
**SHUKLA :: ANJALI MP-I 10.12.2024**
**REV: S N KRISHNA - BENGALURU**

**F**ormer Chief Minister of Karnataka and Former Union Minister S. M. Krishna passed away at the age of 92 early this morning at his residence in Sadashivanagar, Bengaluru due to prolonged health issues. S. M. Krishna held several prominent positions during his illustrious political career. He served as the Chief Minister of Karnataka from1999 to 2004, and as the External Affairs Minister from 2009 to 2012. He also served as the 18th Governor of Maharashtra between 2004 and 2008. The President Droupadi

Murmu condoled Krishna's death, calling him a leader committed to development. The Prime Minister Narendra Modi expressed condolences on his loss, remembering S M Krishna for his focus on infrastructural development and a prolific reader and thinker. Condolences have poured in from across the political spectrum, with Chief Minister Siddaramaiah and other senior leaders expressing their grief over the passing of the veteran leader.

**Ponnumon, Bengaluru, Mail, 0957**

**SHUKLA :: ANJALI MP-I 10.12.2024**

**GLOBAL INVESTMENT SUMMIT**

The second day of Rising Rajasthan Global Investment Summit being held in Jaipur will be dedicated to the Pravasi Rajasthanis. Today, the Pravasi Rajasthani Conclave will be organized at the summit, in which Pravasi Rajasthanis from across the world will participate. Rajasthan Governor Haribhau Kishanrao Bagde, Chief Minister Bhajanlal Sharma, Union Minister for Environment, Forest and Climate Change Bhupendra Yadav and Governor of Sikkim Om Prakash Mathur will be present on the occasion. More from our correspondent:

**[V/C - JITENDRA]**

***Apart from the NRI Conclave, seven sessions based on different sectors will be organized in the conference today. Subject experts, representatives of the industry and the state government will put forth their views in the sessions based on fields like startups, education, Agri-Business, Healthcare through innovation and supply chain. Apart from this, in the country sessions focused on the US, Malaysia, Germany, Singapore and Korea, there will be detailed discussion about the investment opportunities for these countries in the state. MSME Conclave will be organised tomorrow. - Jitendra Dwivedi, Akashwani News, Jaipur***

**JITENDRA/JAIPUR/MAIL/0721**